నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
06.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

**ప్రళయ్**

స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణి 'ప్రళయ్' విజయవంతంగా లక్ష్యాన్ని ఛేదించింది. నవంబర్ 7న ఒడిశా తీరంలోని అబ్దుల్ కలాం దీవి నుంచి చేపట్టిన ప్రయోగ పరీక్షలో ప్రళయ్ సక్సెస్ అయ్యిందని భారత రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. సరిహద్దులో చైనా, పాకిస్థాన్ నుంచి ఎదురవుతున్న సవాళ్లను దృష్టిలో పెట్టుకొని ఈ మిసైల్‌ను డీఆర్‌డీవో అభివృద్ధి చేసింది.

nipuna
Every Wednesday Free Supplement
6 డిసెంబర్ 2023
పేజీలు 8

# ఐసీసీ వరల్డ్ కప్-2023

## పురుషుల క్రికెట్ 13వ ప్రపంచ టోర్నీ




- ఆరంభంలో భారత్ చేతిలో ఓడినా, దక్షిణాఫ్రికాతో పరాజయం పాలైనా, శ్రీలంకపై విజయం తర్వాత వెనుకకు చూడకుండా 13వ ఐసీసీ పురుషుల క్రికెట్‌లో ఆస్ట్రేలియా జట్టు దూసుకెళ్లి విశ్వవిజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో భారత్‌పై గెలిచి ఆరోసారి ప్రపంచ కప్‌ను అందుకుంది.
- భారత్ ఈ టోర్నీలో వరుసగా 10 విజయాలతో దూసుకెళ్లినా, ఫైనల్లో విజయం సాధించలేకపోయింది. 2003లో కూడా ఫైనల్లో భారత్, ఆస్ట్రేలియా పోటీపడ్డాయి. అప్పుడు ఆస్ట్రేలియా గెలిచింది.
- ఆరంభ వేడుకలు నిర్వహించకుండానే ఈ మెగా టోర్నీని ప్రారంభించారు. ఫైనల్ మ్యాచ్ ఆరంభానికి ముందు భారత వాయుసేన ఆధ్వర్యంలో సూర్యకిరణ్ ఎయిరోబాటిక్ బృందం విన్యాసాలు నిర్వహించింది. బాలీవుడ్ సంగీత దర్శకుడు ప్రీతం, గాయనీ గాయకులు జోనితా గాంధీ, ఆదిత్య నేతృత్వంలో సాంస్కృతిక కార్యక్రమం చేపట్టారు. 500 మంది నృత్యకారులతో ప్రదర్శన ఇచ్చారు. ప్రధాని మోదీ అతిథిగా, ఆస్ట్రేలియా ఉపప్రధాని రిచర్డ్ మార్లెన్ ముఖ్య అతిథిగా హాజరై మ్యాచ్‌ను వీక్షించారు.

**వివరాలు**

- **నిర్వహణ-** అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకు. మొత్తం 46 రోజులు, 48 మ్యాచ్‌లు నిర్వహించారు.
- **పాల్గొన్న జట్లు-** 10 (భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్)
- **ప్రారంభ వేదిక-** ప్రపంచంలో అతిపెద్ద క్రికెట్ స్టేడియం అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం
- **ప్రారంభ మ్యాచ్-** ఇంగ్లండ్, న్యూజిలాండ్ ల మధ్య జరిగింది. న్యూజిలాండ్ 9 వికెట్ల తేడాతో గెలిచింది. ఈ మ్యాచ్ ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగింది.
- **మ్యాచ్‌లు జరిగిన వేదికలు-** 10 నగరాల్లో జరిగాయి. అహ్మదాబాద్, ముంబై, ఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, లక్నో, ధర్మశాల, పుణె, హైదరాబాద్
- **సెమీ ఫైనల్-1-** ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్ (397/4), న్యూజిలాండ్ (327, 48.5 ఓవర్లు)ల మధ్య జరిగింది. భారత్ 70 పరుగుల తేడాతో విజయం సాధించింది.
- **సెమీ ఫైనల్-2-** కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్‌లో దక్షిణాఫ్రికా (212, 49.4 ఓవర్లు), ఆస్ట్రేలియా (215/7, 47.2 ఓవర్లు)ల మధ్య జరిగింది. ఆస్ట్రేలియా 3 వికెట్ల తేడాతో గెలిచింది.
- **ఫైనల్-** అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో (మొతెరా స్టేడియం) భారత్ 240, ఆస్ట్రేలియా (241/4, 43 ఓవర్లు)ల మధ్య జరిగింది. ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో గెలిచింది.
- **ఫైనల్ మ్యాచ్ అంపైర్లు-** రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, రిచర్డ్ కెటిల్ బరూఫీల్డ్
- **ఫైనల్ మ్యాచ్ రిఫరీ-** ఆండీ పైక్రాఫ్ట్ (జింబాబ్వే), జోయల్ విల్సన్ (ట్రినిడాడ్ టొబాగో) థర్డ్, క్రిస్ గఫానీ (న్యూజిలాండ్) ఫోర్త్ అంపైర్లుగా నిర్వహించారు.

**టోర్నీ అవార్డులు**

- ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ (ఫైనల్)- ట్రావిస్ హెడ్
- ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ- విరాట్ కోహ్లీ
- గోల్డెన్ బ్యాట్ అవార్డు- విరాట్ కోహ్లీ (765)
- గోల్డెన్ బాల్ అవార్డు- మహ్మద్ షమీ (24)
- మొత్తం ప్రైజ్‌మనీ- రూ.83 కోట్లు
- విజేతకు- రూ.33 కోట్లు
- రన్నరప్‌కు- రూ.16.50 కోట్లు
- భారత్ వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇవ్వడం ఇది నాలుగోసారి. తొలిసారి టోర్నీని పూర్తిస్థాయిలో నిర్వహించింది. 1987లో పాక్‌తో కలిసి, 1996లో పాక్, శ్రీలంకలతో కలిసి, 2011లో శ్రీలంక, బంగ్లాదేశ్‌లతో కలిసి నిర్వహించింది.



**వరల్డ్ కప్ విజేతలు**

- ఇప్పటివరకు ఐదు జట్లు మాత్రమే వన్డే ప్రపంచ కప్‌ను దక్కించుకున్నాయి.
- ఆస్ట్రేలియా ఆరు సార్లు (1987, 99, 2003, 07, 15, 23) గెలిచింది.
- భారత్ రెండు సార్లు (1983, 2011) విజేతగా నిలిచింది. 1983లో ఇంగ్లండ్ గడ్డపై కపిల్ దేవ్ నేతృత్వంలోని జట్టు వెస్టిండీస్ జట్టుపై గెలిచి రికార్డు సృష్టించింది. ఈ మ్యాచ్‌లో భారత్ 54.4 ఓవర్లలో 183 పరుగులు చేసింది. వెస్టిండీస్ జట్టు 52 ఓవర్లలో 140 రన్స్ చేసింది. 43 పరుగుల తేడాతో భారత్ గెలిచింది.
- 28 ఏండ్ల తర్వాత 2011లో మహేంద్ర సింగ్ ధోని నేతృత్వంలోని జట్టు శ్రీలంకపై విజయం సాధించింది. భారత్ 48.2 ఓవర్లలో 277/4 పరుగులు చేయగా, శ్రీలంక 50 ఓవర్లలో 274/6 పరుగులు చేసింది. 6 వికెట్ల తేడాతో భారత్ గెలిచింది.
- వెస్టిండీస్ రెండు సార్లు (1975, 79), ఒకసారి పాకిస్థాన్ (1992), శ్రీలంక (1996), ఇంగ్లండ్ (2019) గెలిచాయి.

**విశేషాలు**

- ప్రపంచ కప్‌లో సెంచరీ చేసిన అత్యంత పిన్న వయస్కుడు న్యూజిలాండ్ ఆటగాడు రచిన్ రవీంద్ర (23).
- అంచనాలు లేకుండా బరిలోకి దిగిన నెదర్లాండ్స్, అఫ్గానిస్థాన్ జట్లు ఈ టోర్నీలో రికార్డులు సృష్టించాయి.
- నెదర్లాండ్స్ దక్షిణాఫ్రికాను 38 పరుగుల తేడాతో ఓడించింది.
- అఫ్గానిస్థాన్ శ్రీలంకను 7 వికెట్ల తేడాతో ఓడించింది.

**మస్కట్**

- 1992 ప్రపంచ కప్ నుంచి మస్కట్‌ను పరిచయం చేశారు. ప్రతి వరల్డ్ కప్‌నకు వేర్వేరు మస్కట్‌ను రూపొందించారు.
- 2011 తర్వాత మస్కట్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు.
- 2023 నుంచి తిరిగి ప్రవేశపెట్టారు. ఈ ఏడాది మస్కట్ 'బ్లేజ్ అండ్ టోంక్'.



- 1992, 99, 2007, 15, 23లో దక్షిణాఫ్రికా సెమీస్‌కు చేరుకుంది.
- దక్షిణాఫ్రికా 5 సార్లు సెమీస్‌కు చేరుకున్నా ఫైనల్‌కు చేరలేదు.
- పుట్టిన రోజు ప్రపంచ కప్‌లో శతకం సాధించిన మూడో ఆటగాడిగా విరాట్ కోహ్లీ నిలిచాడు. కోహ్లీకంటే ముందు రాస్ టేలర్ (2011), మిచెల్ మార్ష్ (2013) ఉన్నారు.
- **అతిపిన్న వయస్కుడు-** స్పిన్నర్ నూర్ మహ్మద్ (అఫ్గానిస్థాన్)
- **అతిపెద్ద వయస్సు గల ఆటగాడు-** వెస్లీ (నెదర్లాండ్స్)
- **నమోదైన సెంచరీలు-** 40
- **భారతీయులు చేసిన సెంచరీలు-** 7 (కోహ్లీ 3, శ్రేయాస్ అయ్యార్ 2, కేఎల్ రాహుల్ 1, రోహిత్ శర్మ 1)
- **అత్యధిక క్యాచ్‌లు-** డీజే మిచెల్ 11 (న్యూజిలాండ్)
- ప్రపంచ కప్‌లో అత్యధిక పరుగులు చేసిన క్రికెటర్‌గా విరాట్ కోహ్లీ నిలిచాడు. కోహ్లీ 11 మ్యాచుల్లో 3 సెంచరీలు, 6 అర్ధ సెంచరీలతో 765 పరుగులు చేశాడు. దీంతో సచిన్ (673, 2003) రికార్డును అధిగమించాడు. తర్వాతి స్థానాల్లో రోహిత్ శర్మ 597, డికాక్ 594 (దక్షిణాఫ్రికా), రచిన్ రవీంద్ర 578 (న్యూజిలాండ్), డరైల్ మిచెల్ 552 (న్యూజిలాండ్) ఉన్నారు.
- **అత్యధిక సెంచరీలు-** ఈ ప్రపంచ కప్‌లో అత్యధిక సెంచరీలు చేసిన ఆటగాడిగా దక్షిణాఫ్రికా ప్లేయర్ క్వింటన్ డికాక్ (4) నిలిచాడు. అతడు 10 మ్యాచులు ఆడి 4 సెంచరీలతో కలిపి 594 పరుగుటు చేశాడు. కోహ్లీ, రచిన్ రవీంద్ర (3 సెంచరీల చొప్పున), డరైల్ మిచెల్ (న్యూజిలాండ్), డేవిడ్ వార్నర్ (ఆస్ట్రేలియా), శ్రేయస్ అయ్యర్ (భారత్), డసెన్ (దక్షిణాఫ్రికా), మిచెల్ మార్ష్ (ఆస్ట్రేలియా), మ్యాక్స్‌వెల్ (ఆస్ట్రేలియా), ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా) 2 సెంచరీల చొప్పున చేశారు.
- **అత్యధిక వికెట్లు-** ఈ ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన క్రికెటర్‌గా మహ్మద్ షమీ (24) రికార్డు సృష్టించాడు. షమీ 7 మ్యాచ్‌లు ఆడి 24 వికెట్లు పడగొట్టాడు. అతడు మొత్తం 48.5 ఓవర్లు వేసి, 257 పరుగులు ఇచ్చాడు.
- షమీ తర్వాత ఆడం జంపా 23 (ఆస్ట్రేలియా), మధుశంక 21 (శ్రీలంక), బుమ్రా 20 (భారత్), కోయెట్జీ 20 (దక్షిణాఫ్రికా) ఉన్నారు. ఒక ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా జహీర్‌ఖాన్ (2011లో 21) పేరిట ఉన్న రికార్డును షమీ అధిగమించాడు.
- **అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్-** ఈ వరల్డ్ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్‌గా జంపా (23) నిలిచాడు. ఒక ప్రపంచ కప్‌లో అత్యధిక వికెట్లు తీసిన స్పిన్నర్‌గా ముత్తయ్య మురళీధరన్ (23) పేరిట రికార్డును సమం చేశాడు.

---

- **అత్యధిక అర్ధ సెంచరీలు-** విరాట్ కోహ్లీ
- **అత్యధిక సగటు-** విరాట్ కోహ్లీ (95.62)
- **అత్యధిక మెయిడెన్లు-** జస్ప్రీత్ బుమ్రా 9
- **అత్యధిక క్యాచ్‌లు-** డారిల్ మిచెల్ (న్యూజిలాండ్) 11
- **అత్యధిక ఫోర్లు-** విరాట్ కోహ్లీ (68)
- **అత్యధిక సిక్సర్లు-** రోహిత్ శర్మ 31
- **అత్యధిక పరుగుల తేడాతో విజయం-** 309 తేడాతో ఆస్ట్రేలియా నెదర్లాండ్స్‌ను ఓడించింది.
- **అత్యల్ప పరుగుల తేడాతో..-** 5 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా న్యూజిలాండ్‌ను ఓడించింది.
- **అత్యధిక వికెట్ల తేడాతో..-** 9 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ ఇంగ్లండ్‌ను, ఆస్ట్రేలియా బంగ్లాదేశ్‌ను ఓడించింది.
- **అత్యల్ప వికెట్ల తేడాతో..-** ఒక వికెట్ తేడాతో దక్షిణాఫ్రికా పాకిస్థాన్‌ను ఓడించింది.
- **400 కంటే ఎక్కువ స్కోర్ నమోదు-** ఈ ప్రపంచ కప్‌లో అత్యధిక స్కోర్ 400 కంటే ఎక్కువగా మూడు సార్లు నమోదైంది. శ్రీలంకపై దక్షిణాఫ్రికా (428/5), నెదర్లాండ్స్‌పై భారత్ (410/4), పాకిస్థాన్‌పై న్యూజిలాండ్ (401/6) చేశాయి.



- **ఫైనల్లో సెంచరీలు-** ప్రపంచ కప్ ఫైనల్లో సెంచరీ చేసిన ఏడో వ్యక్తిగా ట్రావిస్ హెడ్ (ఆస్ట్రేలియా) నిలిచాడు. గతంలో క్లైవ్ లాయిడ్ (102, వెస్టిండీస్, 1975లో ఆస్ట్రేలియాపై), వివ్ రిచర్డ్స్ (138 నాటౌట్, వెస్టిండీస్, 1996లో ఆస్ట్రేలియాపై), అరవింద డి సిల్వా (శ్రీలంక 107 నాటౌట్, 1996లో ఆస్ట్రేలియాపై), రికీ పాంటింగ్ (140 నాటౌట్, ఆస్ట్రేలియా, 2003లో భారత్‌పై), ఆడం గిల్‌క్రిస్ట్ (149, ఆస్ట్రేలియా, 2007లో శ్రీలంకపై), జయవర్ధనే (103, శ్రీలంక, 2011లో భారత్‌పై) చేశారు.
- **వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ-** ఈ అవార్డును అందుకున్న మూడో భారతీయ క్రికెటర్ కోహ్లీ. గతంలో సచిన్ టెండూల్కర్ (2003), యువరాజ్ సింగ్ (2011) అందుకున్నారు.
- వరల్డ్ కప్‌లో ఆలౌట్ అవడమనేది భారత్‌కు ఇదే తొలిసారి.
- ప్రపంచ కప్ టోర్నీ చరిత్ర (1975-2023)లో ఆస్ట్రేలియా ఆడిన మొత్తం మ్యాచ్‌లు 104. దీనిలో ఆస్ట్రేలియా గెలిచినవి 77. ఓడినవి 25. ఒకటి టై కాగా, ఒకటి రద్దయ్యింది.
- ప్రపంచ కప్ 1975, 87, 96, 99, 2003, 2007, 2015, 2023ల్లో మొత్తం 8 సార్లు ఆస్ట్రేలియా ఫైనల్‌కు చేరుకుంది. 1987, 99, 2003, 2007, 2015, 2023ల్లో విజేతగా నిలిచింది.
- ప్రపంచ కప్ టోర్నీల చరిత్రలో భారత్ ఆడిన మొత్తం మ్యాచ్‌లు 94. ఇందులో గెలిచినవి 63, ఓడినవి 29, ఒకటి టై కాగా, ఒకటి రద్దయ్యింది.
- భారత్ 1983, 2003, 2011, 2023ల్లో ఫైనల్‌కు చేరింది. 1983, 2011ల్లో విజేతగా నిలిచింది.
- 2011లో భారత్, 2015లో ఆస్ట్రేలియా, 2019లో ఇంగ్లండ్ ప్రపంచ కప్ ఆతిథ్య జట్లు గెలిచాయి. కానీ 2023లో ఆతిథ్య జట్టు భారత్ గెలవలేదు.

మిగతా 7వ పేజీలో...

అనంతారపు కృష్ణయ్య
డైరెక్టర్
శ్రీసాయి కోచింగ్ సెంటర్
కోదాడ
9948750605

